- భూభారతి చట్టంతో భూములను క్రమబద్ధీకరించే అవకాశం
- ప్రభుత్వ నిర్ణయంతో దరఖాస్తులకు కలగనున్న మోక్షం
- ఏళ్ల తరబడి దొరకని పరిష్కారం
- ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న భూభారతి చట్టం
- క్రమబద్ధీకరణతో అన్నదాతలకు భూహక్కుల వర్తింపు
- జిల్లావ్యాప్తంగా 11వేలకు పైగా సాదాబైనామా దరఖాస్తులు





సాదాబైనామా రైతుల్లో.. ఆశలు

కామారెడ్డి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సాదాబైనామా రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రభుత్వం కొత్తగా భూభారతీ చట్టం తీసుకువస్తున్న నేపథ్యంలో కాగితాలపై క్రయవిక్రయ ఒప్పందాలు రాసుకు ని.. భూములు కొనుగోలు చేసిన రైతుల సమస్యల పరిష్కారానికి మోక్షం లభించనుంది. నూతన ఆర్‌ఓఆర్ చట్టం ద్వారా భూ చట్టంలో కొన్ని సవరణలు చేసి ధరణి స్థానంలో భూభారతీని తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టింది. సులభంగా రైతు సమస్యలు పరిష్కరించుకునే విధంగా భూభారతీ చట్టం తీసుకువస్తుంది. దీంతో జిల్లాలో గతంలో తెల్లకాగితంపై భూములు కొనుగోలు చేసిన రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంది.

వేలాదిగా దరఖాస్తులు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్ పరిధిలలో సాదాబైనామాల కింద భూముల కోసం వేలమంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. గత మూడున్నర సంవత్సరాల కిందటే సాదాబైనామాలను పరిష్కారిస్తామని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో చాలామంది రైతులు దరఖాస్తులు చేసుకుంటూ వచ్చారు. దీనిపై గత ప్రభుత్వం ప్రస్తావన తీయడం, కాలం వెల్లదీస్తూ.. వచ్చింది. చివరకు ఆ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. కామారెడ్డి డివిజన్‌లో ఎక్కువగా దరఖాస్తులు వచాయి. ఈ డివిజన్‌లో 7,163 దరఖాస్తులు రాగా.. ఎల్లారెడ్డిలో 2390, బాన్సువాడలో 1899 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులపై గతంలో రెవెన్యూ అధికారులు విచారణ సైతం చేపట్టారు. ఇందులో 7,263 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. స్పష్టమైన వివరాలు, పూర్తి సమాచారం లేకపోవడం, ప్రభుత్వ భూములకు హక్కులు కావాలని కోరడం, తదితర కారణాలతో వీటిని పక్కన పెట్టారు. ఈ దరఖాస్తులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి.

ఏళ్ల తరబడి ఎదురుచూపులు

జిల్లాలో సాదాబైనామాతో భూములను కొనుగోలు చేసిన రైతులు గత ప్రభుత్వంలో చేసుకున్న దరఖాస్తులకు మోక్షం లభించలేదు. తాజాగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతీ బిల్లులో 2014 జూన్ 2కు ముందు తెల్లకాగితంపై కొనుగోలు చేసిన భూములన్నింటినీ క్రమబద్ధీకరించేందుకు ఆర్‌ఓఆర్ చట్టం సవరించారు. 2020లో సుమారు 11 వేల మంది రైతులు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. నాలుగేళ్లుగా వాటికి పరిష్కారం లభించలేదు. రెవెన్యూ కార్యాలయంలోనే దరఖాస్తులు ములుగుతున్నాయి. తాజాగా తీసుకువచ్చిన భూభారతీ చట్టం కింద వీటిని పరిష్కరించే అవకాశం ఉందంటున్నారు.

అందనున్న పథకాలు

భూభారతీ చట్టం అమలులోకి వస్తే.. తెల్లకాగితాలపై భూములు కొనుగోలు చేసిన రైతులకు ఇక భూహక్కు వర్తించనుంది. క్షేత్రస్థాయిలో

(తరువాయి 8వ పేజీలో...)



లింగంపేటలో మెట్ల బావి అందాలను తిలకిస్తున్న గద్దం ఇందుప్రియ

మెట్ల బావిని సందర్శించిన బల్దియా చైర్‌పర్సన్

లింగంపేట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): లింగంపేట మండలకేంద్రంలోని చారిత్రక పురాతన మెట్లబావిని బుధవారం కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గద్దం ఇందుప్రియ సందర్శించారు. దీనిలో భాగంగా ఆమె మెట్ల బావి అందాలను చూసి ముగ్ధులయ్యారు. 400 సంవత్సరాల క్రితం ఇంత గొప్ప బావిని నిర్మించిన మన పూర్వీకుల గొప్పతనాన్ని ఇందుప్రియ ఈ సందర్భంగా కొనియాడారు. చారిత్రక కట్టడాలను కాపాడుకోవాలని, వాటిని మన వారసత్వ సంపదగా తరువాత తరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, ఎల్లమయ్య, అశోక్, కౌడ రవి, రఫీక్, ఏదుల్‌లతో పాటు నాయకులు ఉన్నారు.



వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

సుస్థిర, సమర్థవంతమైన పాలనకు వాజ్‌పేయి కృషి

కామారెడ్డి టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సుస్థిర, సమర్థవంతమైన పాలన అందించేందుకు వాజ్‌పాయ్ కృషి చేశారని బీజేపీ జిల్లా ఉపాధ్యాక్షుడు విపుల్‌జైన్ అన్నారు. బుధవారం అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్‌పాయ్ పాలనలో తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ పురోగమనానికి వేదికగా నిలిచాయని అన్నారు.వాజ్‌పాయ్ పాలన అనేక రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపిందని సాంకేతిక పరిజ్ఞానాన్ని సామన్య పౌరులకు అందుబాటులోకి తీసుకురావడం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని,టెలికాం, కమ్యూనికేషన్ల లాంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. సాంఘీక,సంక్షేమ పథకాలైన సర్వశిక్ష అభియాన్‌తో పాటు ఆధునిక విద్యను అందరికి అందుబాటులోకి తీసుకువచ్చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు నీలం చిన్నరాజులు, రంజిత్‌మోహన్, రాంరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి,పట్టణ అధ్యక్షుడు భరత్, నాయకులు విఠల్, బాల్‌రాజు, సంతోష్,వేణు, రవీందర్, శ్రీనివాస్, ప్రతాప్, శ్రీకాంత్,గోవర్ధన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మొరం అక్రమ రవాణా

- అదుపులోకి తీసుకున్న జేసీబీ, టిప్పర్



జేసీబీని పట్టుకున్న రెవెన్యూ అధికారి

నసురుల్లాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలో సెలవు దినాల్లో అక్రమ మొరం దందా ఇష్టరీతిన కొనసాగుతోంది. పట్టించుకోవాల్సిన అధికారులు సెలవు దినాలు కావడంతో అందుబాటులో లేని సమయం చూసి బుధవారం అక్రమార్కులు ఫైలారం గ్రామ శివారులో గల మొరాన్ని యథేచ్ఛగా తవ్వుతూ, ఒక్కో టిప్పర్‌కు రూ.4 వేల నుంచి ఐదు వేల రూపాయల మధ్య ధర పలుకుతూ వెంచర్లకు తరలిస్తున్నారు. మామూళ్ల మత్తులో ఉన్న అధికారులు ప్రజల సమస్య పట్టించుకోవాల్సి ఉండగా కూడా.. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అక్రమార్కులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా మారింది. నిత్యం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వాల్టా చట్టం ప్రకారం ఎంతో చెల్లించాల్సి ఉన్నా కూడా.. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి మొరాన్ని తరలిస్తున్నారు.

- గ్రామస్థుల ఒత్తిడి మేరకే వాహనాల సీజ్

నసురుల్లాబాద్ మండలంలో బుధవారం క్రిస్మస్ సెలవు సందర్భంగా అక్రమార్కులు మొరాన్ని తరలిస్తున్నారు.. అసైన్డ్ భూములలో మొరం రవాణా జరుగుతోందని.. హద్దు గొడవ రావడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఓ వర్గం సభ్యుడు సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గిర్దావర్ సాయిలు ఘటనా స్థలానికి తన సిబ్బందితో పాటు వచ్చారు. అయితే అప్పటికే మూడు టిప్పర్లు, ఒక జేసీబీ ఘటనా స్థలంలోనే ఉండగా.. వాటిలో నుంచి రెండు టిప్పర్లను తప్పించినట్లు గ్రామస్థులు తెలిపారు. స్థానిక నాయకుల ఒత్తిడి మేరకు రెండు టిప్పర్లను వదిలిపెట్టినట్లు గ్రామస్థులు 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు. ఈ విషయంపై గిర్దావర్‌ని అడుగగా.. మొరం అక్రమంగా తరలిస్తున్న విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి వెళ్లేసరికి ఉన్న జేసీబీని, టిప్పర్‌ను అదుపులోకి తీసుకున్నామని ఆయన తెలిపారు. అయితే, జేసీబీని సమీకృత భవనం వద్ద ఉంచగా, టిప్పర్‌ను బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. కాగా జేసీబీ డ్రైవర్ రెవెన్యూ అధికారుల కన్నుకప్పి పారిపోయినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత జిల్లాస్థాయి అధికారులు స్పందించి నసురుల్లాబాద్ మండలంలో కొనసాగుతున్న మొరం అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తోటి వారి పట్ల ప్రేమ, దయతో మెలగాలి

- ఆయా చర్చిల పాస్టర్‌లు
- జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- ప్రధాన చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు



కామారెడ్డి సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్‌లు



ఇల్చిపూర్ వద్ద చర్చిలో ప్రార్థనలు చేస్తున్న మహిళా పాస్టర్‌లు



క్రిస్మస్ వేడుకలలో భాగంగా ప్రార్థనలు చేస్తున్న దృశ్యం



బైబిల్ గ్రంథ పఠనం చేస్తున్న క్రైస్తవులు

కామారెడ్డి టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): తోటి వారి పట్ల ప్రేమ దయతో మెలగడమే క్రీస్తు చూపిన మార్గమని ఆయా చర్చిల పాస్టర్‌లు పేర్కొన్నారు.బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లాలోని ఆయా చర్చిలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ, రాజానగర్‌లోని పిలియెదెరపి, ఎస్‌సీ వాడలో గల పలు చర్చిలు,ఇల్చిపూర్,శాబ్దిపూర్‌లో గల చర్చిలలో క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్‌లు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి శాంతి సంతోషాల కోసం క్రీస్తు చూపిన కరుణ, దయ, ప్రేమను అందరికి పంచాలని వారు చూపిన మార్గంలో ప్రయాణించాలని, అందరి సుఖ సంతోషాలే సమాజ అభివృద్ధికి దోహదమన్నారు. ప్రతి వ్యక్తిలో కరుణ, దయ, ప్రేమను కలుగజేయడానికి, మనుషులను ప్రేమ మూర్తులుగా, మానవత్వం మూర్తిభవించిన మనుషులుగా మార్చేందుకే క్రీస్తు భూమి మీదకు వచ్చారన్నారు. ప్రతి వ్యక్తి హృదయంలో కరుణ, దయ, ప్రేమ పెంపొందించుకొని తోటి వారిలో భగవంతున్ని సందర్శించాలన్నారు. కోపం, అసుయ, ద్వేషం విడనాడి తోటివారికి సహాయ పడటంలోనే ప్రేమ ఉందని, పరస్పరం వాటిని ఒకరికి ఒకరు పంచుకోవాలన్నారు. తోటి వారికి గౌరవం ఇవ్వడం ద్వారా అసుయ జయించవచ్చునని తద్వారా భగవంతున్ని చేరుకోవచ్చునని తెలిపారు. ప్రస్తుత కాల పరిస్థితులలో క్రీస్తు చూపిన మార్గాలు శిరోదార్యమని అవే క్రిస్మస్ పండుగ విలువైన కానుకలని, ఇందుకు ప్రతి ఒకరు తమవంతుగా సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ డానియల్, సుజాతడానియల్,చర్చ్ సభ్యులు దయాకర్, చందు, డేవిడ్,నాతనియల్, రాజు,సంతోషా,మార్గరేట్,జైస్మితా తదితరులు పాల్గొన్నారు.



సీఎస్‌ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ సలహాదారుడు పోచారం

యేసు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు

బాన్సువాడ(ఆంధ్రజ్యోతి): యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు కావాలని ప్రభుత్వ సలహాదారుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఆగ్రో చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం భిన్న మతాలు, కులాల సామూహమని, సమాజానికి శాంతి, ప్రేమను ప్రబోధించిన శాంతిదూత, దైవకుమారుడు యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు అని తెలిపారు. అంతేకాకుండా ఆచారాలను గౌరవిస్తూ.. ఇతరుల ఆచారాలను గౌరవించడం మానవత్వామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, చర్చి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



పిట్లం సీఎస్‌ఐ చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు

ప్రతిఒక్కరూ యేసు మార్గంలో నడవాలి

పిట్లం(ఆంధ్రజ్యోతి): పొరుగువారిని నీవాలనే ప్రేమించుము, ప్రతీఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని స్థానిక సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా యేసు జన్మదినం గుర్తుంచుకొని సంబరాలు జరుపుకోవడం హర్షనీయమన్నారు. ఇందులో విండో చైర్మన్ శపథంరెడ్డి, జుక్కల్ నియోజకవర్గ ఎస్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఇమ్ము రోజ్, బాల్‌రాజ్, దేవదాస్, బాలు, గైని రాజ్, భరత్, కరుణాకర్, హరీష్, తదిరులు పాల్గొన్నారు.

జిల్లాలో కలకలం

- భిక్కనూరు ఎస్సై అదృశ్యం
- ఎస్సై, ఓ మహిళా కానిస్టేబుల్‌తో పాటు మరో వ్యక్తి సైతం..
- అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఎస్సై కారు, చెప్పులు లభ్యం
- అక్కడే మహిళా కానిస్టేబుల్‌తో పాటు మరో వ్యక్తి సెల్‌ఫోన్లు, చెప్పులు
- మిస్టరీగా మారిన ముగ్గురి మిస్సింగ్
- చెరువులో దూకి ఆత్మహత్య!?
- చెరువులో గాలిస్తున్న పోలీసులు
- అర్ధరాత్రి వేళ శృతి, నిఖిల్ మృతదేహాలు లభ్యం

భిక్కనూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రాత్రి వేళ కలకలం రేగింది. ఓ ఎస్సై, మహిళా కానిస్టేబుల్‌తో పాటు మరో వ్యక్తి బుధవారం రాత్రి ఓ చెరువు వద్ద మిస్సింగ్ కావడం సంచలనంగా మారింది. చెరువు వద్దే ఎస్సై కారు, చెప్పులు లభ్యం కాగా.. అక్కడే మహిళా కానిస్టేబుల్‌తో పాటు మరో వ్యక్తి సెల్‌ఫోన్లు, చెప్పులూ దొరికాయి. ఈ ఘటన కాస్త మిస్టరీగా మారగా.. వీరంతా ఆత్మహత్యకు పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే..

జిల్లాలోని భిక్కనూరు ఎస్సై సాయికుమార్ గత కొంత కాలంగా విధులు నిర్వర్తిస్తున్నాడు. జిల్లాలోని బీబీపేట పోలీసుస్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా శృతి పని చేస్తోంది. బుధవారం డ్యూటీ అయిపోయాక రాత్రి అయినా కూడా శృతి ఇంటికి రాలేదు. దీంతో ఆమె తల్లి తాడ్వాయిలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కూతురి స్నేహితురాలికి ఫోన్ చేసింది. తన కూతురు ఇంకా ఇంటికి రాలేదని, ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపింది. ఆమె సూచన మేరకు విషయాన్ని శృతి తల్లి ఫోన్‌లో పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. వెంటనే



భిక్కనూరు ఎస్సై సాయికుమార్(ఫైల్)



ఆత్మహత్యకు పాల్పడ్డ నిఖిల్(ఫైల్)

అప్రమత్తమైన పోలీసులు అదృశ్యమైన మహిళా కానిస్టేబుల్ ఫోన్‌ను ట్రేస్ చేశారు. 44వ జాతీయ రహదారి పక్కన గల అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు వద్ద ఫోన్ సిగ్నల్స్ ఉన్నట్టు గుర్తించారు. పోలీసులు అక్కడి వెళ్లి చూడగా మహిళా కానిస్టేబుల్ ఫోన్‌తో పాటు భిక్కనూరు ఎస్సై కారు, చెప్పులు, అలాగే బీబీపేటకు చెందిన నిఖిల్ అనే వ్యక్తి చెప్పులు, ఫోన్ సైతం ఉన్నాయి. దీంతో వారు భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు ఫోన్ చేయగా.. స్విచ్ ఆఫ్ అని వచ్చింది. అక్కడికి వెళ్లిన పోలీసు సిబ్బంది విషయాన్ని వెంటనే జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. జిల్లా ఎస్పీ సింధూశర్మతో పాటుగా కామారెడ్డి పోలీసులు పెద్దఎత్తున అక్కడి చేరుకున్నారు. రాత్రిని సైతం లెక్క చేయకుండా చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో ఎస్సైతో పాటు మిగతా ఇద్దరు చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. అసలు ఎస్సై కారు, చెప్పులు అక్కడ ఎందుకు ఉన్నాయి!? అతని ఫోన్‌లు ఎందుకు స్విచ్ ఆఫ్ వస్తున్నాయి!? అక్కడ ఉన్న మరో వ్యక్తి చెప్పులు, ఫోన్ ఎవరివి!? కానిస్టేబుల్, ఎస్సై, మరో వ్యక్తి ఇక్కడికి ఎందుకు వచ్చారు!? అన్న వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ విషయమై జిల్లా పోలీసులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా.. వారు అందుబాటులోకి రాలేదు.

వివాహేతర సంబంధమే కారణమా !?

కాగా.. ఈ ఘటనకు వివాహేతర సంబంధమే కారణంగా తెలుస్తోంది. భిక్కనూరు ఎస్సైగా కొనసాగుతున్న సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేశాడు. ఆ సమయంలోనే మహిళా కానిస్టేబుల్ శృతితో పరిచయం.. అది కాస్త కాలక్రమంలో వివాహేతర సంబంధానికి దారి తీసినట్టుగా తెలుస్తోంది. అప్పటికే శృతికి పెళ్లి అయి విడాకులు కూడా జరిగాయి. ఈ క్రమంలో వీరిద్దరి మధ్య బీబీపేట సింగిల్ విండో సొసైటీలో ఆపరేటర్‌గా పని చేస్తున్న నిఖిల్ అనే వ్యక్తి మధ్యవర్తిగా ఉన్నట్టు సమాచారం. ఇతని ద్వారానే వీరిద్దరూ తరచూ కలుస్తుండేవారని తెలిసింది. అయితే ఆ తర్వాత సాయికుమార్ భిక్కనూరు ఎస్సైగా బదిలీ కావడం.. శృతితో దూరం పెరగడం.. తనను పెళ్లి చేసుకోవాలని ఆమె ఒత్తిడి తేవడంతో.. తరచూ వీరి మధ్య విభేదాలు తలెత్తినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే వీరు ముగ్గురు అదృశ్యం కావడం.. అంతటా మిస్టరీగా మారింది. కాగా, అదృశ్యమైన వారిలో శృతి, నిఖిల్ మృతదేహాలు అర్ధరాత్రి 12:45 గంటలకు లభ్యమైనట్టు విశ్వసనీయ సమాచారం. ఏదీ.. ఏమైనా ఈ ఘటన వెనక గల మిస్టరీ ఏంటనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

చలి తీవ్రత మళ్లీ పెరిగింది

● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ● వాతావరణ శాఖ అధికారుల వెల్లడి



కోటగిరి, పోతంగల్‌లో చలి తీవ్రతను పరిశీలిస్తున్న అధికారులు

బోధన్‌రూరల్,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాలో చలి తీవ్రత పెరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో తక్కువ చలి తీవ్రత కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో నమోదు కావడం జరిగిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం సైక్లో విల్లింగ్ మీటరు సహాయంతో ఏడబ్ల్యూఎస్‌లో రికార్డు అయిన టెంపటేచర్‌ను మన్యువల్‌గా ఉదయం 5గంటల సమయంలో పరీక్షించడం జరిగిందన్నారు.ఈ పరీక్షలు ఎటువంటి మార్పులు రాలేవన్నారు. ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌లో కోటగిరి మండలంలో 17.1, పోతంగల్ మండలంలో 17.4 చలి తీవ్రత నమోదు కావడం జరిగిందన్నారు.ఈ ప్రక్రియలో టీజీడీపీఎస్ అధికారి హైదరాబాద్ సర్వస్ మెంటెనెన్స్ ఇంజనీర్ భార్గవ్ రెడ్డి, మండల ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, ఫీల్డ్ టెక్నిషియన్ నారాయణ, మనోహర్ సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి

బోధన్‌రూరల్,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ అన్నారు. బుధవారం బెల్లాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన దివ్యాంగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్‌లు పెంచడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ పెంచి ఇవ్వాలన్నారు. చేయూత పింఛన్ ప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్నారు.బ్లాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొదలుకుని చట్టసభల దాకారిజర్వేషన్ కల్పించాలని కోరారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత



పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఇసుక టిప్పర్

కోటగిరి, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి):పోతంగల్ మండల కేంద్రంలో గురువారం తెల్లవారుజామున ఇసుకనుఅక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందంపోతంగల్ సమీపంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న గల టిప్పర్‌ను పట్టుకున్నారు. టిప్పర్ యాజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శౌచాలయ నిర్మాణానికి భూమి పూజ



హసాకొత్తూర్‌లో భూమి పూజ చేస్తున్న కమిటీ సభ్యులు

కమ్మర్‌పల్లి, డిసెంబరు 25:(ఆంధ్రజ్యోతి) మండలంలోని హసాకొత్తూర్ గ్రామంలోని హదేవస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం శౌచాలయాల నిర్మాణానికి బుధావారం గ్రామ కమిటీ సభ్యులు భూమి పూజచేశారు. గ్రామాభివృద్ధి కమిటీ నిధులు రూ.60 వేలతో ఈ నిర్మాణ పనులు చేపట్టన్నుట్లు వీడీసీ అధ్యక్షుడు కొమ్ముల రజనికాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జిమ్మెగారి అజయ్ శర్మ, పాలకవర్గ సభ్యులు కుందారం శ్రావణ్, రాజుల చిన్న బాల బాబయ్య, రాదారపు నర్సయ్య, పెద్ది ధన్‌రాజ్, కొమ్మె అంజి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కోటగిరి,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన స్వగృహంలో అందజేశారు. కొత్తపల్లికి చెందిన రాచమ్మకు 33వేలు, త్రిశూలకు 33వేల రూపాయల చొప్పున మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ సుదర్శన్, నాయకులు సాయిలు, గణేష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులు

డొంకేశ్వర్,డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలం మారంపల్లి గ్రామంలో అయ్యప్ప రుషితుల్య మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గంట రాజేంధర్ 18మాలదారణ పురస్కరించుకొని మారంపల్లి సన్నిదానంలో సక్కుర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో బుధవారం తేజ చక్రవర్తుల గురుస్వామి చేతుల మీదుగా జరిగిన ఈ పూజలో అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వినాయకుడు, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామి విగ్రహాలకు గంధ, విబూది, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు భజనలు పాటలతో అక్కడి ప్రాంగణం అయ్యప్ప నామస్మరణాలతో మారు మ్రోగింది. అయ్యప్పస్వామి పాటలు పాడుతూ పేటతుల్లి ఆటలు భక్తులు ఆకట్టు కుంది. అనంతరం రాజేంధర్‌స్వామి బిక్షటన ఏర్పాటు చేశారు.

దూపల్లిలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



దూపల్లిలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

రెంజల్,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దూపల్లి గ్రామంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపర్చడం సరికాదని అమిత్‌షా బహిరంగ క్షమాపణ చెప్పాలని పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమార్చేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే అమిత్‌షా మంత్రిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌ను అవమానిస్తూ యావత్తు దేశాన్ని అవమానించినట్లేనని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కంచ సాయిలు, మమ్మాయి రవి, అరుణ్, అంజయ్య, సాయిలు, కంచ భూమేష్, శ్రీరాం, రమేష్, గోపి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



నవీపేటలో చర్చిల పాస్టర్‌లకు కేక్‌లను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పిప్రిలో..

జిల్లా అంతటా క్రిస్మస్ వేడుకలు

బోధన్‌రూరల్,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): లోక రక్షణ కోసమే ఏసుక్రీస్తు జన్మించారని క్రిస్మస్ పండుగ చారిత్రాత్మకమైనదని బోధన్ చర్చి ఫాదర్ రెవరెండ్ ప్రభాకర్ అన్నారు. బుధవారం బోధన్ డివిజన్‌లోని బోధన్ పట్టణంతో పాటు సాలూర, బోధన్ మండలంలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సందేహన్ని అందించారు. క్రీస్తు జన్మదినాన్నిఎంతో గొప్పగా జరుపుకోవడమే కాకుండా దానిని ప్రతీ ఒక్కరు గ్రహించాలన్నారు. క్రిస్మస్ అనేది ప్రపంచంలో మొదటిగా దేవుడి మదిలో మెదిలిందన్నారు.పాపులను రక్షించడానికే వారిని కాపాడడానికే భూమి మీద పశువుల పాకలో ఏసుక్రీస్తు జన్మించారన్నారు. పశువుల పాకలో పుట్టడం అంటే అందరికి అందుబాటులో ఉండడానికే అని అర్థం చెప్పారు. అనంతరం ఏసుక్రీస్తు పుట్టుక గురించి సందేశం అందించారు.బోధన్ పట్టణంతో పాటు రాకాసిపేట్, జాడి తదితర అన్ని ప్రాంతాలలోని చర్చిలలో ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో చర్చి ఫాదర్లు సల్మాన్ రాజ్, జ్యోతిరాజ్, అబ్రైడ్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ఆయా గ్రామాలలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నవీపేట, అభంగపట్నం, నాడాపూర్, మోకన్‌పల్లి, కమలాపూర్, కోస్లీ, నాగేపూర్ తదితర గ్రామాలలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నవీపేట చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాస్టర్ నెహిమియా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

● మండల గ్రామాల్లో 31 చర్చిలకు కేక్ అందజేత

మండలంలోని 31చర్చిలకు బుధవారం బీఆర్ఎస్ నాయకులు కేక్‌లను అందజేశారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ల సహకారంతో ఈ కేక్‌లను ఆయా గ్రామాల చర్చిల పాస్టర్‌లకు మండల కేంద్రరంలోని చర్చిలో నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగరావు, నవీపేట సోసైటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, సూరిబాబు, లోకం నర్సయ్య, గైని సతీష్, చర్చి పాస్టర్ నెహెమియా తదితరులున్నారు.

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. కోటగిరి, కొల్లూర్, ఎత్తొండ, పొతంగల్ గ్రామాల్లో క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చర్చీలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పాస్టర్‌లు క్రిస్మస్ సందేశాన్ని ఇస్తూ ప్రజలందరికి శాంతి కలగాలని, ఆరోగ్యం, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు.

● మామిడిపల్లిలోని అగపే వార్షిప్ సెంటర్‌లో

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో అగపే వార్షిప్ సెంటర్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపారి బ్రదర్ జాన్‌రమేష్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ఏసుక్రీస్తు గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్, సంజయ్, ఉదయ్, నిషి, అభిషేక్, ప్రభు, రమేష్, ఇసాకు, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

మెండోర: మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో దూదిగాం, మెండోర, పోచంపాడ్, సోన్‌పేట, వెల్కటూర్, సావెల్, చాకిర్యాల్, నెహ్రూనగర్ చర్చీల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దూదిగాం సీఎస్ఐ చర్చలో క్రైస్తవ భక్తులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమిటీ మెంబర్స్ సంఘ సభ్యులు, యువతి, యువకులు, చిన్నారులు,పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను బుధవారం క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామాలల్లోని చర్చిలలో పాస్టర్‌లు, క్రిస్టియన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కమ్మర్‌పల్లి: ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని కమ్మర్‌పల్లి మండలంలో క్రైస్తవసోదరులు క్రిస్మస్ పర్వదినాన్ని బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని సియోను ప్రార్థన మందిరంలో, చౌట్‌పల్లి జీసెస్ లావ్స్ చర్చీలో బషీరాబాద్ మన్నాచర్చ్‌లో, కోనాసముందర్ చర్చ్‌లో, నర్సాపూర్ షాలోమ్ ఫెలోషిప్ ప్రార్థన మందిరాల్లో ఉదయం ఆయాచర్చీల పాస్టర్లు అనంత్‌రావు, జీవరత్నం, రణవీర్, జీవయ్యల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థలను జరిగాయి ఈసందర్భంగా పాదర్స్ బైబిల్ చదివి వినిపించారు. ఏసుక్రీస్తు జీవితచరిత్రను వివరించారు. అనంతరం కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచుకొని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం చిన్నారులు ఆడిపాడారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల చర్చ్‌ల కార్యవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకొని మండలంలోని క్రైస్తవ సోదరులకు మండల మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, సహకార సంఘాల అధ్యక్షుడు, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

వేల్పూర్: వేల్పూర్ మండల గ్రామాల్లో క్రైస్తవులు బుధవారం క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఉదయం చర్చీలకు వెళ్లి జీసెస్ జననంపై ప్రత్యేక పాటలుపాడుతూ నటకాల ప్రదర్శనాలు చేశారు. వేల్పూర్ మండల కేంద్రంలోని జీసెస్ క్రైస్ట్ చార్చీలు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేవారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతికి మారు పేరుగా నిలిచిన ఏస్తుక్రీస్తు బోధనలు, ఆయన చూపిన మార్గాన్ని ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సూచించారు. దైవజనులకు, క్రైస్తవులకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జాన్కంపేట్ ఇండిపెండెట్ బాప్టిస్టు చర్చీలో చిన్నారులు జీసెస్ జననం నాటిక ప్రదర్శించి నృతాయలు చేశారు. పాస్టర్ ఎడ్ల నోవా, వేల్పూర్ సీసెస్ బ్లెసింగ్స్ చర్చీల్లో పాస్టర్ రెవరేంట్ ప్రేమ్‌కుమార్ పచ్చలనడ్కుడ, మోతె, వెంకటాపూర్ అంక్సాపూర్, పడిగెల్ గ్రామాల్లో చార్చీలో పాస్టర్‌లు దైవసందేశం వినిపించి ప్రార్థనలు చేశారు.

ముప్కాల్: ఏస్తుప్రభు జన్మదినం పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలనుఘనంగా నిర్వహించారు. బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో బుధవారం ఉదయం చర్చీల్లో పండగ శోభ సంతరించుకుంది. పెద్దలు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుప్రభు పాటలు పాడుతూ అలపించారు. క్రైస్తవ మాత పెద్దలు బైబిల్‌లోని ప్రధాన ఘట్టాలను చదివి వినిపించారు. ఏసుక్రీస్తు జన్మదినంతో ప్రజల బానిసత్వం పోయిందని వివరించారు. ప్రపంచ శాంతి కోసం ఏసు బోధనలు సమాజానికి ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం చర్చీలలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్‌లు లోక కళ్యాణం కోసం ప్రార్థనలు చేశారు.

రెంజల్: మండలంలోని నీలాక్యాంప్, వీరన్నగుట్ట, తాడ్‌బిలోలి, బాగేపల్లి, దూపల్లి గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలో ఫాదర్‌లు యేసుక్రీస్తు జీవితం గురించి భక్తులకు వివరించి ప్రభువు అందరివాడని ఆయన సర్వజగతికి మూలమని అన్నారు. చర్చిలకు కాంగ్రెస్ నాయకులు కేక్‌లను అందజేశారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. నీలా క్యాంప్‌లోని మరియారాణి చర్చిలో ఎస్ఐ సాయన్న కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ బోధన్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గైని కిరణ్, ఎంఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వర్ని: వర్ని మండల కేంద్రంలోని చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో చిన్నారులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నాయి. పాస్టర్ దేవ సహాయం, మహిళ అధ్యక్షురాలు మేరీ దేవ సహాయం, కమిటీ సభ్యులు పద్మ, చినపాప, వరలక్ష్మి, శ్రీదేవిలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు జననం, పరలోక వైభవం గురించి పాస్టర్లు దేవసహాయం వివరించారు.



దూదిగాం చర్చీలో ప్రార్థనలు చేస్తున్న మహిళలు



బ్రాహ్మణపల్లిలో..



బాల్కొండ చర్చిలో గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించిన పాస్టర్లు

జిల్లా వ్యాప్తంగా ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

ఆర్మూర్‌రూరల్, డిసెంబర్ 25(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో మాజీప్రధాని స్వర్గీయ వాజ్‌పేయ్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి రాజకీయ విలువలతో కూడిన గొప్పనాయకుడని కొనియాడారు. వాజ్‌పేయి హయంలో దేశం ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గిరిష్, అరుణ్, మహేష్, సుబాష్, మల్లయ్య, సురేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధులు జెస్సు అనిల్, కలిగోట గంగాధర్, సీనియర్ నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం, పార్టీ అభివృద్ధి కోసం ఆహర్నిశలు పాటుపడ్డాడని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షంగా ఉన్నంలో ఉన్న వాజ్‌పేయిను మెచ్చుకున్న దాఖలాలు ఉన్నాయని అన్నారు. ప్రధాని ఉన్నప్పుడు ఫ్రోక్రాన్‌లో అనుభావం చేసిన తర్వాత ప్రపంచ దేశాలు ఇరికాటంలో పెట్టాలని చూస్తే మళ్లీ మూడు రోజుల అణుబాంబు ప్రయోగం చేసి ప్రపంచ దేశాలకు భారత దేశం శక్తివంతమైన దేశంగా ఉంటుందని, ఎవరికి తలవంచదని నిరూపించారని అన్నారు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ ప్రధాని నరేంద్రమోదీని సబ్‌కా సాత్, సాబ్‌కా వికాస్‌తో ముందుకు వెళ్తున్నారని, దేశ యువత సైతం ఆయన అదర్శలను పునికి పుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, ప్రధానకార్యదర్శులు పొల్కం వేణు, పులి యుగంధర్, ఆకుల రాజు, విజయానంద్, మీసాల రాజేశ్వర్,ఖాందేశ్‌ప్రశాంత్,కలిగోట్‌ప్రశాంత్, ఉదయ్‌గౌడ్, పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని అటల్ బీహర్ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంబాటి నవీన్, కిసాన్‌మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోట చిన్నయ్య, ఆరేపల్లి నర్సయ్య, జక్కం శ్రీకాంత్, మగ్గిడి లింగం, శివనంద్, ముత్యాల నందిన్, సల్లగిరిగే రాజు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: భారత రత్న, దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు ఎంతో గర్వకారణమని బీజేపీ పట్టణ కార్యదర్శి కందికట్ల వాసు అన్నారు. బుధవారం దేశ మాజీ ప్రధాని అటల్ బిహరీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ సుపరిపాలన సందర్భంగా 15వ వార్డు పాన్‌గల్లీలో పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీనాయకులు హన్మాండ్లుచారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని బుధవారం డొంకేశ్వర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మండల బీజేపీ అధ్యక్షుడు పోతుగంటి సురేందర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాగర్, రాజేశ్వర్, మహేంధర్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, యామాగౌడ్, కల్లెం మహిపాల్, రవీందర్‌గౌడ్, చింత సురేందర్, లక్ష్మీనారాయణ, నాగేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహరీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సరిన్, రాజేందర్ గౌడ్, గణేష్, ఆనంద్, రాజశేఖర్, రాము, ప్రవీణ్, భానులు పాల్గొన్నారు.



బోధన్ పాన్‌గల్లిలో మాజీ ప్రధాని జయంతి దృశ్యం

కోటగిరి: రుద్రూరు మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం భారత రత్న, భారత మాజీ ప్రధాని అటల్ బిహరీ వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరికృష్ణ, సాయికృష్ణ, వినోద్, మురళీ, ప్రశాంత్, అనిల్, విజయ్, శంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నందిపేట: మండల కేంద్రంలో బుధవారం అటల్ బిహరీ వాజ్‌పేయి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నినాధాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగసురేష్, ఎనుగందుల మురళీధర్, గాండ్ల నర్సాగౌడ్, గడ్డం చిన్నారెడ్డి,ఎలిగేటి రాజు,కుమ్మరి చిన్నయ్య,అరుట్ల రమేష్, బోజన్న ఉన్నారు.



ఆలూర్‌లో వాజ్‌పేయ్ జయంతిని నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



ఆర్మూర్‌లో ..



రుద్రూరులో ..

చెరకు పంట వేసి ఫ్యాక్టరీ పునరుద్ధరణకు సహకరించాలి

బోధన్‌రూరల్,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): బోధన్ నియోజకవర్గ రైతులు తమ పంట పొలాల్లో అధికంగా చెరకు పంట వేసి నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్దరణకు సహకరించాలని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. బుధవారం బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28వ తేదిన ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఫ్యాక్టరీ పునరుద్దరణపై రైతులతో సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి చెరకు పంట శాస్త్రవేత్తలతో పాటు ముఖ్య అధికారులు, నాయకులు వస్తున్నారని పేర్కొన్నారు. కావున ఈ సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో హజరై తమ అభిప్రాయాలను తెలుపాలన్నారు. రైతులు సహకరించి చెరకు పంట వేస్తేనే ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి చర్యలు చేపడుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ తెరిపించడానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. పరిశ్రమల శాఖ మంత్రినే బోధన్‌కు రప్పించి బీఆర్ఎస్ హయంలో మూతపడి ఉన్న ఫ్యాక్టరీ గేట్లను తెరిపించి ఫ్యాక్టరీ ప్రాంగణంలో సమావేశం నిర్వహించిన ఘనత సుదర్శన్ రెడ్డిదేనన్నారు. ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి సుదర్శన్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. కావున ఈ సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో హజరైన విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, కౌన్సిలర్ దాము, సుదర్శన్, ఏరాజ్‌పల్లి సంజీవ్ రెడ్డి, బర్దీపూర్ చ భూలక్ష్మీక్యాంప్‌ల మాజీ సర్పంచ్‌లురైతులు తదితరులు పాల్గొన్నారు.



పెగడాపల్లిలో రైతులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):మండలంలోని పిప్రి గ్రామ శివారులో మంగళవారం అర్ధరాత్రి ఏడుగురు పేకాట రాయుళ్లను పట్టుకున్నట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.తెలిసిన సమాచార మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు పేకాటరాయుళ్లతో పాటు రూ.8450 నగదుతో పాటు ఐదు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సీఎం కప్ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు అబ్జర్వర్‌గా మల్లేష్‌గౌడ్

ఆర్మూర్‌రూరల్, డిసెంబర్ 25(ఆంధ్రజ్యోతి): సీఎం కప్ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు అబ్జర్వర్‌గా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి మల్లేష్ గౌడ్‌ను నియమించారు. ఈ మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుంచి ఉత్తర్వులు వచ్చినట్టు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీ.హన్మంత్ రెడ్డి తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగనున్న సీఎం కప్ రాష్ట్రస్థాయి అండర్-18వాలీబాల్ పోటీలకు మల్లేష్‌గౌడ్ రాష్ట్ర పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు.

కుదిరిన సయోధ్య

● సీన్ రివర్స్ ● దస్తావేజులేఖరులు ..అధికారుల మధ్య ముగిసిన వివాదం
● వేగవంతం అయిన రిజిస్ట్రేషన్లు

ఖిల్లా, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ల శాఖలో సీన్ రివర్స్ అయింది. అధికారులు, దస్తావేజులేఖరుల మధ్య ఎట్టకేలకు సయోధ్య కుదిరింది. దీంతో వారం రోజులుగా రిజిస్ట్రేషన్లు వేగవంతంగా జరుగుతున్నాయి. గత నెలలో సబ్ రిజిస్ర్టార్‌లకు, డాక్యుమెంట్ రైట ర్లకు మధ్య వివాదం ఏర్పడింది. దీంతో సబ్ రిజిస్ర్టార్‌లు ఒక్కో డాక్యుమెంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించడం వల్ల రిజిస్ర్టేషన్లు మందగించాయి. దీంతో డాక్యుమెంట్ రైటర్లు సబ్ రిజిస్ర్టార్‌లపై అసంతృప్తితో ఉండి వారితో వాగ్వాదానికి దిగడం మొదలుపెట్టారు. డాక్యుమెంట్ రైటర్లు సబ్ రిజిస్ర్టార్‌లపై వాగ్వా దానికి దిగడం వల్ల బదిలీపై వచ్చిన వారు సెలవులు పెట్టి విధులకు హాజరు కాలేదు. ఆశాఖలో రిజిస్ర్టేషన్ల ప్రక్రియ కొనసాగించేం దుకు ఇన్‌చార్జీలతో రిజిస్ర్టేషన్ల ప్రక్రియను ఉన్నతాధికారులు కొనసాగించారు. రిజిస్ట్రేషన్ శాఖలో అధికారులు (సబ్‌రిజిస్ట్రార్లు) ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని డాక్యుమెంట్ రైటర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులపై ఆశాఖ ఉన్నతాధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం రెగ్యులర్ సబ్‌రిజిస్ట్రార్‌లతో పనులు జరుగుతున్నాయి. పనులు వేగవంతం కావడంతో వినియోగదారులతో కార్యాలయం రద్దీగా మారింది. వారం రోజులుగా వారు కార్యాలయాలకు రాకుండా ఆందోళన చేశారు. దీంతో సబ్ రిజిస్ట్రార్లు నేరుగా వచ్చిన వారి డాక్యుమెంట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించారు. తమ ఆదాయానికి గండిపడుతుందని భావించిన డాక్యుమెంట్‌రైటర్లు ఎట్టకేలకు అధికారులతో సయో ధ్య కుదుర్చుకుని తిరిగి కార్యాలయాల్లోకి వచ్చి వినియోగదారులకు పనులు చేసిపెడ్తున్నారు. గతంలో పదుల సంఖ్యలో జరిగే రిజిస్ట్రేషన్లు మంగళవారం కార్యాలయంలో వినియోగదారులతో రద్దీగా మారింది. నిజామాబాద్ అర్బన్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు ఉండాల్సిన చోట ఒక్కరే విధుల్లోకి రావడంతో వినియోగదారులు, డాక్యుమెంట్‌రైటర్లతో కార్యాలయం నిండిపోయింది.

పొతంగల్‌లో 20 కిలోల చేప లభ్యం

నవీపేట,డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొతంగల్‌లో బుధవారం సుమారు 20 కిలోల బరువైన చేప జాలరి వలకు చిక్కింది. స్థానిక రాళ్ల చెరువులో చేపలు పట్టడానికి జాలరి హన్మాండ్లు వల వేయగా అందులో 20కిలోల బరువు ఉన్న గాస్కర్ రకం భారీ సైజు చేప చిక్కింది. సంబంధిత చేపను నిజామాబాద్‌కు చెందిన వ్యాపారులు కొనుగోలు చేసినట్లు స్థానికులు తెలిపారు.


పొతంగల్‌లో జాలరి వలకు చిక్కిన భారీ సైజు చేప


శిలువతో చర్చిలోకి వస్తున్న మతపెద్దలు


చర్చికి వస్తున్న క్రైస్తవులు


ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రిస్టియన్లను ఉద్ధరించడానికి దైవదూతగా జన్మించిన యేసు ప్రభువు జన్మదినమైన క్రిస్మస్ వేడుకలు భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రత్యేక ప్రార్థనలతో యేసుక్రీస్తును కొలిచారు. అర్ధరాత్రి నుంచే ప్రారంభమైన వేడుకలు సాయంత్రం వరకు సాగాయి. జిల్లా వ్యాప్తంగా చర్చీలలో బైబిల్‌ను పఠనం చేసి యేసు ప్రభువును కీర్తిస్తూ భక్తిపాటలు ఆలపించారు. చర్చీలలోని మత పెద్దలు యేసుప్రభువు జననం మానవాళికి అందించిన బైబిల్‌లోని భక్తి సూత్రాలను వివరించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్లు తమ ఇండ్లలో బంధువులను, స్నేహితులను పిలుచుకొని ఆతిథ్యాన్ని ఇచ్చి బహుమతులు అందజేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ హ్యాపీ క్రిస్మస్ అంటూ సంబురాలు చేసుకున్నారు.

సీఎస్ఐ చర్చిలో

క్రిస్మస్ పరమార్థాన్ని వివరిస్తూ సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి యేసుక్రీస్తు జన్మించిన పశువుల పాకలో బాల యేసు ప్రభువును ఉంచి జన్మదినోత్సవాన్ని జరిపారు. పశువుల పాకను విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించి మేరీ క్రిస్మస్ హ్యాపీ క్రిస్మస్ అంటూ దైవదూతకు స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహించారు. ఉదయం చర్చి ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో వందలాది మంది భక్తులు ప్రపంచ శాంతిని కోరుతూ యేసు ప్రభువును ఆరాధించారు. ఈ సందర్భంగా రెవ సీహెచ్ జార్జ్ భక్తులనుద్దేశించి సందేశాన్ని ఇస్తూ రాజాధిరాజు ప్రభువు అయిన యేసును ఆరాధిస్తే కష్టాలు తొలగిపోయి సంతోషం, సౌభాగ్యం ఉంటాయన్నారు. ప్రజల్లో చిరునవ్వు, లక్ష్యసాధన వైపు అడుగు వేస్తూ వెలుగులు నింపుకోవాలని యేసుప్రభువు మనకు అందించిన సందేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, కృపాకర్, సుధీర్, ప్రకాష్ రావు, జయప్రసాద్, పవన్‌కుమార్, సంజీవ్ జార్జ్, మేరిజార్జ్, ప్ర సన్న కుమార్, ప్రశాంత్, వినోద్‌కుమార్, రవి, జీవన్ పాల్గొన్నారు.

నిర్మల హృదయ చర్చిలో...

నగరంలోని సుభాష్‌నగర్‌లోగల నిర్మల హృదయ చర్చిలో క్రిస్మస్ సంబురాలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. అర్ధరాత్రి 12గంటలకు యేసుప్రభువును జన్మించిన పశువుల పాకను ప్రత్యేకంగా అలంకరించి అందులో బాల యేసుప్రభువును ఉంచి జన్మదిన వేడుకలను జరిపారు. చర్చిలోని మతపెద్దలు బైబిల్‌లోని యేసుప్రభువు సూచించిన అంశాలను తెలియజేశారు. గ్లోరియల్ చర్చి, ఎస్‌ఎఫ్ఎస్ చర్చి, ఎల్లమ్మగుట్టలోని చర్చి, చంద్రానగర్‌లోని చర్చిలలో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బోర్గాంలో..

మానిక్‌భండార్, బోర్గాంలోని సియోన్ చర్చిలో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ పిట్ల సామ్యుల్, శోభ ఆధ్వర్యంలో భక్తులకు ప్రవచనాలు వినిపించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు, పురుషోత్తం, డేవిడ్, నరేష్, రాబిన్, డైనిల్ పిట్ల పాల్గొన్నారు.


పాటపాడుతున్న దృశ్యం


సెల్ఫీ దిగుతున్న దృశ్యం

పూర్తయిన ఏడవ బెటాలియన్ శిక్షణ

● రేపు పరేడ్ కార్యక్రమానికి హాజరుకానున్న ఐజి చంద్రశేఖర్‌రెడ్డి


డిచ్‌పల్లి ఏడవ పోలీస్ బెటాలియన్‌లో పరేడ్ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు


తెలంగాణ పోలీస్ ఏడవ బెటాలియన్ జెండాలతో పోలీసుల కవాతు

డిచ్‌పల్లి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తొమ్మిది నెలల పాటు కఠోర శిక్షణ పూర్తి చేసుకున్న 463 శిక్షణ కానిస్టేబుళ్లు శుక్రవారం నుంచి వివిధ విభాగాల్లో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వర్తించనున్నారు. ఇందుకోసం ఈ నెల 27న ఉదయం 9గంటలకు శిక్షణ పూర్తి చేసుకున్న 463 మంది జవాన్‌ల పరేడ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఐజి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో డిగ్రీ చదివిన వారు 278, పిజి 34, బిటెక్ 32, ఇంటర్ 115, బిఫార్మసి 2 జవాన్‌లు ఉన్నారు. వీ రందరికి ట్రైనింగ్ ఇన్‌చార్జి ఏఆర్ ఎస్సై సుమిత్ ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఏడవ బెటాలియన్‌లో నేర్చుకున్న శిక్షణను విధుల్లో నిర్వహించి మంచి గుర్తింపు తేవాలని కోరుతున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సీపీ సింధూ కూడా హాజరు కానున్నారని బెటాలియన్ అధికారులు తెలిపారు.

ప్రహరీ కూలి నాలుగేళ్లయినా పట్టించుకోని పాలకులు


కూలిన సిరికొండ మోడల్ స్కూల్ ప్రహరీ

సిరికొండ డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నాలుగేళ్ల క్రితం మోడల్ స్కూల్ ప్రహరీ కూలిపోయినా పాలకులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. వసతి గృహంలో వంద మందికి పైగా బాలికలు ఉంటారని తెలిసిన ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గాని ఎవరు కూడ గోడను తిరిగి నిర్మించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల బాలికల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన సిరికొండలో గల మోడల్ (ఆదర్శ)స్కూల్ చుట్టు పాఠశాల నిర్మించిన రోజుల్లోనే ప్రహరీని ప్రభుత్వం నిర్మించింది. నాలుగేళ్ల క్రితం అంటే 2020-21లో అధిక వర్షాలు కురిసిన నేపథ్యంలో ఒక,రెండు చోట్ల గోడ కూలిపోగా, మరో చోట ధాన్యం లారి బోల్తాపడి గోడ పడిపోయింది. లారీ యజమాని నుంచి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కూలిన గోడకు డబ్బులు వసూలు చేసినట్లు అప్పట్లో ప్రచారం కూడా జరిగింది. మూడేళ్ల క్రితం వరకు బీఆర్ఎస్ ప్రభుత్వంగా, అప్పటి పాలకులు గాని, ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు గాని ప్రహరీ నిర్మాణానికి ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం బాధాకరమని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. చుట్టు పొలాలు మధ్యలో మాడల్ స్కూల్, బాలిక వసతి గృహం ఉండడం వల్ల రాత్రి సమయంలో జరుగకూడనిది జరిగితే ఎవరు బాధ్యులవుతారని పలువురు విద్యా శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రిన్సిపాల్‌గా రాజేశ్వర్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రహరీ కూలిన చోట ముళ్ల కంప వేయించారు. ప్రజా ప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు స్పందించి మోడల్ స్కూల్ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

యథేచ్ఛగా మొరం అక్రమ తరలింపు

● మాయమవుతున్న గుట్టలు ● బలహీనమవుతున్న వరద కాలువలు
● సెలవు దినాల్లోనే అక్రమ దందా ● చోద్యం చూస్తున్న అధికారులు

ముప్కాల్, డిసెంబర్ 25(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంతో పాటు మండలం లోని బోదేపల్లి, వన్నెల్(బి) గ్రామాల గ్రామ సరిహద్దులో గల వారదకాలువ నుంచి మొరం అక్రమంగా తోడేస్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా సెలవు దినాలను అలుసుగా చేసుకొని మూడు ట్రాక్లర్లు, ఆరు టిప్పర్‌లుగా కొనసాగుతుంది. సెలవు దినాల్లో అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. సెలవు దినాల్లో అధికారులు ఉండకపోవడంతో దానిని అనువుగా చేసుకొని అక్రమ రవాణా సాగుతోంది. వరద కాలువ నిర్మాణ సమయంలో తోడిన మట్టిని కాలువ బలంగా ఉండడం కోసం మట్టిని ఇరువైపులా పోశారు. దీంతో కాలువకు బలంగా ఉంటుంది. పోసిన మొరాన్ని తీసివేయడం వల్ల అక్రమంగా తరలించడం వల్ల కాలువ బలహీన పడి కాలువ కోతకు గురవుతుంది. దీని ద్వారా గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గ్రామస్థులు కొందరు అక్రమార్కులకు అండగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం క్రిస్మస్ సెలవు దినం కావడంతో బోదే పల్లి నుంచి వన్నెల్ (బి)వరకు గల సరిహద్దులో వరదకాలువలో రెండు నుంచి మూడు మొరం పాయింట్లను పెట్టి జేసీబీ ట్రాక్టర్‌ల ద్వారా మొరాన్ని తరలించారు.



వన్నెల్(బి) శివారు వరదకాలువ నుంచి మట్టిని తరలిస్తున్న దృశ్యం

మొరం తరలింపునకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు..
- చక్రపాని ప్రాజెక్టు ఈఈ

శ్రీరాంసాగర్ ప్రధానకాలువ వరదకాలువ నుంచి మట్టి తవ్వకాల కోసం ఏలాంటి పర్మిషన్ ఇవ్వలేదు. నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టు నుంచి మట్టిని తరలిస్తే వాహనాలను సీజ్ చేస్తాం.

మట్టి తరలింపునకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు..
- శ్రీధర్, తహసీల్దార్

వరద కాలువ నుంచి మట్టి తరలింపునకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు. అనుమతులు అన్ని ప్రాజెక్టు అధికారులు ఇస్తున్నట్టు ఆయన తెలిపారు.


అయ్యప్పకు అభిషేకం చేస్తున్న దృశ్యం


ఏర్గట్లలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మానాల మోహన్ రెడ్డి

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

ఏర్గట్ల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద బుధవారం అయ్యప్ప సేవా సమితీ సొడాల వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ నిర్వహించారు. అందులో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, మెట్ల పూజ, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ పడిపూజకు రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వాములకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని భక్తులు, అయ్యప్ప మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో ఘనంగా ఆరట్టు

వేల్పూర్: వేల్పూర్ మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప స్వామి ఆరట్టు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలకరించిన ట్రాక్టర్ ట్రాలీపై ఉంచి శోభయాత్రగా రామాయలం నుంచి జంబి హన్మాన్ ఆలయం వరకు ఊరేగింపు నిర్వ హించారు. అయ్యప్పస్వాములు డీజే పాటలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు కరుణాకర్ శర్మ, స్వాములు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గోపాల్‌పేట్‌లో గల వేణుగోపాల స్వామి ఆలయం వద్ద బుధవారం అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజను అయ్యప్ప మాలాధారణ చేసిన అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. ఎల్లారెడ్డి ముదిగొండ చంద్రం గురు స్వామి నేతృత్వంలో ఈ మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. సుమారు 90 మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. స్వాములు భక్తి పాటలు పాడుతూ, అయ్యప్ప స్వామికి కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించారు. 18 పడి మెట్లకు పూజలు చేశారు. ఈ మహా పడిపూజకు మండలంలోని చుట్టూ పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.


వేల్పూర్‌లో అయ్యప్ప ఆరట్టులో పాల్గొన్న అయ్యప్పస్వాములు


గోపాల్‌పేట్‌లో అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

నిఘా నీడలో దోమకొండ

● ప్రధాన చౌరస్తాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు


దోమకొండ పీఎస్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల మానిటర్

దోమకొండ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్ని గ్రామాల్లో పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. దొంగతనాలు జరిగినపుడు దొంగలను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని దోమకొండ ఎస్సై డి.ఆంజనేయులు అన్నారు. అందుకు దాతల సహకారంతో వివిధ గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

● 32 సీసీ కెమెరాల ఏర్పాటు

దోమకొండపట్టణం పోలీసు వలయంలో బందీగా మారింది. గ్రామంలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగిన తప్పు చేసిన వ్యక్తులు తప్పించుకునే ప్రసక్తి లేకుండా ఎస్సై ఆంజనేయులు గడికోట ట్రస్ట్ (మేనేజర్ బాబ్జి) సహకారంతో 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.వీటి పర్యవేక్షణ పోలీసు స్టేషన్‌లో ఎస్సై చంఆబర్‌లో పర్యవేక్షించేలా ఏర్పాటుచేశారు.

● ఎస్పీ చేతుల మీదుగా సీసీ కెమెరాల ప్రారంభానికి సన్నాహలు

ఈ నెలాఖరులో కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ చేతుల మీదుగా సీసీ కెమెరాలను ప్రారంభించేలా సన్నాహలు చేస్తున్నారు. ప్రధాన చౌరస్తాలైన కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, సుభాష్‌వద్ద, పెద్దహన్మండ్లు, బురుజు, సంగమేశ్వర్ రోడ్డు, అంచనూర్ రోడ్డు, వైన్ చౌరస్తా, బీబీపేట రోడ్డు, సబ్‌స్టేషన్ మూల మాలుపు, ముత్యంపేట టర్నింగ్, భారత్ గ్యాస్ వద్ద, శివరాంమదిర్ ఆలయం, అంగడిబజార్, సింగిల్ విండో కార్యాలయం చౌరస్తాతో పాటు తదితర చౌరస్తాల్లో క్లారిటీతో కూడిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.

● దొంగలను పట్టుకునేందుకు తోడ్పాటు

గ్రామంలో ఎక్కడ దొంగతనాలు జరిగిన సీసీ కెమెరాల ఆధారంతో నేరస్తులను పట్టుకునేందుకు అవకాశం ఉంది. అందుకు భిక్కనూర్ సీఐ సంపత్ కుమార్, దోమకొండ ఎస్సై ఆంజనేయులు ప్రత్యేక చొరవ తీసుకుని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తున్నారు.

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం



దోమకొండలో సీసీ కెమెరాలను బిగించడం పూర్తి అయింది. దాతల సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలకు అవగాహన చేయడం జరిగింది. అందుకు కొన్ని గ్రామాల్లో దాతలు ముందుకు వస్తున్నారు. దోమకొండలో 32 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. డిసెంబరులో ఎస్పీ సింధు శర్మతో ప్రారంభిస్తాం. పీఎస్ నుంచే దోమకొండను మానిటరింగ్ చెయచ్చు. నేరస్తులు తప్పించుకునే ప్రసక్తే లేదు.

డి. ఆంజనేయులు, ఎస్సై దోమకొండ

బాన్సువాడలో అభివృద్ధి పనులకు భూమిపూజ



పట్టణంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన పోచారం

బాన్సువాడ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలోని వివిధ కాలనీలో అభివృద్ధి పనులకు బుధవారం ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని 10వ వార్డు సాయి కృపానగర్ నగర్ కాలనీలో తెలంగాణ అర్బర్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులు మూడు కోట్ల ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. 1వ వార్డు నుంచి 19 వరకు ఏ కాలనీలో సీసీ రోడ్డు అవసరం ఉన్న వెంటనే నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ నూతన కార్యవర్గానికి సన్మానం



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న బ్యాడ్మింటన్ సభ్యులు

కామారెడ్డిటౌన్,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): టీఎన్‌జీవోస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం కర్షక్ బీఈడీ కళాశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అందరం ఐక్యమత్యంతో పనిచేస్తు సామాజిక కార్యక్రమాలలో భాగంకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ సభ్యులు సాయిలు,సురేష్,శంకర్, వీరేశం, శివలింగం, సాయిలు, సహేందర్‌నాథ్, అశోక్, రాజు, టీఎన్‌జీవోస్ సభ్యులు చక్రధర్, దేవరాజు, నాగరాజుపాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో రక్తదాన శిబిరం



పిట్లం అయ్యప్ప ఆలయంలో రక్తదానం చేస్తున్న స్వాములు, తదితరులు

పిట్లం, డిసెంబరు 25: స్థానిక అయ్యప్ప ఆలయంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించామని అలయ కమిటీ అధ్యక్షులు బత్తిని జగదీష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటివారి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరంలో 40 మంది రక్తాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈకా ర్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఈశ్వర్‌దయాల్ రెడ్డి, పుట్నాల భగవాన్, జంబు రెడ్డిస్వామి, నారాయణరెడ్డిస్వామి,సంతోష్‌రెడ్డిస్వామి, తది తరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుల నిరసన



గాంధారిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

గాంధారి,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):గాంధారి మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రహోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడారని వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పరమేష్, వైస్ చైర్మన్ లక్ష్మన్, మాజీ సర్పంచ్ సంజీవ్,మాజీ ఎంపీటీసీ తూర్పురాజు, సర్దార్‌సింగ్, శంకర్,లైన్‌రమేష్, బాలయ్య,రవి, హైమద్, సంగాగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

భిక్కనూరు,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తు వాటిపైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి పట్ల దృష్టిసారించాలని భిక్కనూరు సీఐసంపత్, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యువత సొంతంగా చిన్నచిన్న వ్యాపారం చేసుకుని వృద్ధిలోకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయికుమార్, కిష్టాగౌడ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అధ్యక్షుడిగా షేక్‌ముఖీం

బీర్కూర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బీర్కూర్ మండల అధ్యక్షుడిగా షేక్ ముఖీంను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ తెలిపారు. ఈ మేరకు గిద్దె రాజేష్, పండరి జాదవ్‌లు బుధవారం షేక్ ముఖీంకు నియామక పత్రం అందజేశారు.

జిల్లా అంతటా ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఎల్లారెడ్డి సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం



సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రిస్‌మస్ పర్వదినం సందర్భంగా చారిత్రక మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాల్లో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు క్రిస్మస్ వేడుకల్లో సీఎంకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

ఎల్లారెడ్డి: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణ కేంద్రంలో ఉన్న సీఎస్ఐ, షాలోమ్,ఎదా చర్చిలలో పాస్టర్ జాన్ భాస్కర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో జరిగే ప్రతి విషయంలో మంచిని మాత్రమే స్వీకరించాలని దైవ సన్నిధిలో ఉన్నప్పుడు ఏకగ్రాతతో అంతఃకరణ శుద్ధితో ఉండాలని పేర్కొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సామెల్, బొండ్ల సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, నికిందర్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట:నాగిరెడ్డిపేట మండలంలో క్రైస్తవ సోదరులు బుధవారం క్రిస్మస్ పండుగను అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు కొత్త దుస్తులను ధరించి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని చర్చిలకు వెళ్లి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చలలో చర్చి ఫాదర్లు యేసుక్రీస్తు బోధనలను భక్తులకు తెలియజేశారు. ప్రేమ, దయ కలిగిన కరుణామయుడు అయిన యేసు క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ చర్చిలో పాస్టర్ పాల్ సుధాకర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. యేసుక్రీస్తు జన్మదిన సందర్భంగా ఆయన చర్చిలలో కేక్‌లను కట్ చేశారు. నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కుల మతాలకతీతంగా క్రిస్టియన్లు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

లింగంపేట: లింగంపేట మండలంలో వివిధ గ్రామాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ మతస్థులు తమ పవిత్ర క్రిస్మస్ పండగను నూతన వస్త్రాలు ధరించి చర్చులకు వెళ్లారు. కరుణామయుడైన ఏసుప్రభువును ప్రార్థించారు. పిల్ల, పెద్దలు సుఖశాంతులతో ఉండాలని ప్రభువును ప్రార్థించారు. మండల కేంద్రంలోని శాలం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బుర్రనారాగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లమయ్య,ఏదుల్,అశోక్,కొడరవి,రఫీ,గోవింద్‌లతో పాటు భక్తులు పాల్గొన్నారు

తాడ్వాయి:మండలంలోని వివిధ గ్రామాల్లో క్రిస్మస్ సందర్భంగా సంబరాలు గ్రామాల్లోని వివిధ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని వివిధ చర్చిల్లో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రధాన చర్చిల్లో క్రిస్మస్ చెట్టును చర్చిలో అలంకరించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రైస్తవ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు, శ్యామ్ రావు, రాజా గౌడ్ ఆయా గ్రామాల పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బీర్కూర్:మండలంలో బుధవారం క్రిస్మస్ పండగ వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే చర్చిలకు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీర్కూర్ మండల కేంద్రం లోని చర్చీతో పాటు తిమ్మాపూర్, వెంకటప్పయ్య క్యాంప్ చర్చీలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. క్రిస్టియన్ సోదరులు బైబిల్‌ను పటించడంతో పాటు ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు.

దోమకొండ:మండలంలోని సంగమేశ్వర్, అంచనూర్, దోమకొండ, అంబార్‌పేట, గొట్టిముక్కుల, ముత్యంపేటతో పాటు బీబీపేట మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సాప శ్రీనివాస్ మాట్లాడుతూ యేసు క్రీస్తు పుట్టిన రోజును ప్రపంచ ప్రజలు జరుపుకునే ప్రత్యేకమైన పండగ క్రిస్మస్ అని, క్రీస్తు బోధనలు మానవళికి అనుసరణీయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజేల్లయ్య, సంతోష్‌రెడ్డి, సత్యనారాయణ,నర్సింలు, సంజీవ్, దాస్ ఎల్లం, రాంచంద్రం, సాప పవిత్ర, స్వామి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు:మండల కేంద్రంతో పాటుగా ఆయాగ్రామాలలో క్రిస్మస్ పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు నూతన వస్త్రాలను ధరించి ఆయా గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినోకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆయా చర్చిల పాస్టర్‌లు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు బుధవారం బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

గాంధారి,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):మండలంలో మాజీ ప్రధాని అటల్‌బీహార్ వాజ్‌పేయి జయంతి వేడుకలను బీజేపీనాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీచేపట్టారు.మాజీమంత్రి నేరెళ్ల అంజనేయులు మాట్లాడుతూ వాజ్‌పేయి దేశం కోసం ఎంతో కృషిచేశారని అన్నారు. బీజేపీకే కాకుండా భారతదేశానికిఎంతో ఉపయోగకరమైన పనులు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్రనాయకుడు మోజీరాం, బీజేపీ నాయకులు సాయిబాబా, మధుసూదన్‌రావు, శ్రీకాంత్, జనార్ధన్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, సంజీవ్,కిషన్, నవీన్ పాల్గొన్నారు.

తాడ్వాయి: మండల కేంద్రంలోని భారతీయ జనతాపార్టీకార్యాల యంలో, మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పాయి జయంతి సందర్భంగా మహనీయునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వాజ్‌పేయి చేసిన సేవలు త్యాగాలు మరువలేనివని కొనియా డారు దేశానికే వాజ్‌పేయి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెల్మసంతోష్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు హోటల్ శీను, వెంకట్రావు, మండలప్రధాన కార్యదర్శినర్సింలు, నాయకులు రాజురెడ్డి, దత్తాత్రేయ, నాయి రమేష్, రవి,మహేష్,సురేష్ పాల్గొన్నారు.

బీర్కూర్: భారత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.వాజ్‌పేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ:మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ మండలాధ్యక్షుడు మద్దూరి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతల రాజేష్, నాయకులు రవీందర్‌రెడ్డి, కంది మనోజ్ కుమార్, తిప్పాపురం రవి, అనుపాటి నరేందర్‌రెడ్డి, సిద్దరాములు, అంజమ్మ, రాజేష్, అరుణ్, గాజులపల్లి విఠల్‌రెడ్డి, బాపురెడ్డి, బండి స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీర్కూర్‌లో వాజ్‌పాయి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

లింగంపేట: మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బుధవారం బీజేపీ మండల కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వాజ్‌పేయి జీవిత చరిత్రను తెలియజేస్తూ ఫోటో ప్రదర్శన నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి రాం చందర్ మాట్లాడుతూ.. వాజ్‌పేయి హయాంలో దేశం అభివృద్ధి పథంలో పయనించిందన్నారు. విలువలకు కట్టుబడి రాజకీయ విజ్ఞత ప్రదర్శించిన మహా మేధావి వాజ్‌పేయి అని ఆయన దేశానికి అందించిన సేవలు కొనియాడారు. వాజ్‌పేయి అడుగుజాడల్లో ప్రతిఒక్క కార్యకర్త నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్, తల్వార్, ఎల్లేషం, బొల్లారం క్రాంతి, గణేస్, భీమయ్యలతో పాటు నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కార్మికుడి మృతి



కార్మికుడు రేవన్‌కుమార్ మృతదేహం

రామారెడ్డి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ మున్సిపల్ కార్మికుడు మృతి చెందినట్లు రామారెడ్డి ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రామారెడ్డి మండలం రంగంపేట్ గ్రామానికి చెందిన రేవన్‌కుమార్ కామారెడ్డి మున్సిపల్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి మున్సిపల్‌లో పని ముగించుకొని స్వగ్రామానికి రంగంపేట్ వస్తుండగా గ్రామ శివారులో అతివేగంగా వెళుతున్న ట్రాలీ బైక్‌ను ఢీకొట్టడంతో రేవన్‌కు మార్ తీవ్ర గాయాలతో కింద పడిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ తరలించారు. అప్పటికే రేవన్‌కుమార్ చనిపోయాడని వైద్యులు తెలిపినట్లు మృతుడి తాత పసుపు బాలయ్య బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామారెడ్డి ఎస్ఐ నరేష్ వివరించారు.

బీజేపీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

● బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి

రామారెడ్డి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో , మద్దికుంట గ్రామంలో బుధవారం బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ అభివృద్ధిలో ముందుంటుం దని ప్రధాని నరేంద్ర మోడీ చాలా అభివృద్ధి పనులు చేపడుతున్నారని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. అనంతరం సంస్థాగత మార్పుల్లో భాగంగా 1వ బూత్ అధ్యక్షుడిగా తోట భాస్కర్, 2వ బూత్ అధ్యక్షుడిగా ముత్యాల యాదగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్, నేతలు నరేందర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బూత్ అధ్యక్షుల ఎన్నిక

మాచారెడ్డి,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):మాచారెడ్డి మండలం కాకుల గుట్ట తండా గ్రామ బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నట్లు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటలక్ష్మారెడ్డి తెలిపారు.36వ బూత్ అధ్యక్షుడిగా దేవరాజు,42వ బూత్ అధ్యక్షుడిగా రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మ ండల అధ్యక్షుడు సురేష్, ప్రధానకార్యదర్శి నర్సింలు ఉన్నారు.

పుస్తెమట్టెల వితరణ

మాచారెడ్డి,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):మాచారెడ్డి మండలం చుక్కపూర్ గ్రామంలో పాపగారి ఇందిరా కుమార్తె భవాని వివాహనికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మినుకురి బ్రహ్మానందరెడ్డి పుస్తెమట్టెలను అందించారు.ఈ కార్యక్రమంలో నరేష్‌గౌడ్, శేఖర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

సాదాబైనామా రైతుల్లో ఆశలు

(5వ పేజీ తరువాయి...)

సాగుచేస్తున్నప్పటికీ రికార్డులలో వారి పేర్లు లేవు. దీంతో వారికి రైతు బంధు, రైతుబీమా పథకాలు వర్తించడం లేదు. రికార్డులలో వారికి భూమి విక్రయించిన వారిపేర్లు ఉండడంతో యాజమాన్య హక్కులు లేకుండా పోయా యి. దీంతో పాటు క్షేత్రస్థాయిలో భూములు విక్రయించిన వారసులతో ఇబ్బందులు తలెత్తాయి. కొన్ని సంఘటనలు పోలీసుస్టేషన్‌ల వరకు వెళ్లా యి. అసలు పట్టాదారులకు సంబంధించిన వారసులు, సంబంధికులు తెల్లకాగితాలు, బాండ్ పేపర్లపై భూములు కొనుగోలు చేసిన వారి నుంచి తిరిగి భూములు తీసుకోవడానికి ప్రయత్నించారు. కొన్ని ప్రాంతాలలో వ్యవసాయ భూములు స్థిర ఆస్తి వ్యాపారానికి అనుకులంగా మారడంతో సమస్య మరింత తీవ్రంగా ఉంది. కొత్త చట్టం అమలులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అధికారులు, రైతు సంఘాలు చెబుతున్నాయి.

ఎల్లంపేటలో సైబర్ బురిడీ

మాచారెడ్డి,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన భుక్యసంతోష్ సైబర్‌నేరగాళ్ల వలలో చిక్కుకుని రూ.2లక్షల 75వేల 500లను పొగొట్టుకున్నాడు. ఈనెల 18 న సంతోష్ ఫేస్‌బుక్ ఓపెన్‌చేయగానే ఒక అకౌంట్ నుంచి మీకు గిఫ్ట్ పార్శిల్ వచ్చిందని ఇంగ్లాండ్ దేశానికి చెందిన 16వేల ఫౌండ్స్ పంపిస్తున్నామని సైబర్‌నేరగాళ్లు నమ్మించారు.దీంతో సంతోష్ ఆగిఫ్ట్ తీసుకునేందుకు దశలవారిగా డబ్బులు పంపాడు.ఉన్నదంతా పోయా కతాను మోసపోయానని గ్రహించి సంతోష్ సైబర్ క్రైం నంబర్ 1930 కు ఫోన్ చేసి మాచారెడ్డి పోలీసుస్టేషన్‌లో దరఖాస్తు చేశాడు.సంతోష్ ఇచ్చిన ఫి ర్యాదు మేరకు ఎస్ఐ అనిల్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పొల్కంపేటలో శతాధిక వృద్ధుడి మృతి

లింగంపేట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని పొల్కంపేటకు చెందిన మంగళి పొచయ్య(105) మృతి చెందాడు. అతడు రాజాకర్ల అరాచకాలను, భారతదేశ స్వాతంత్ర పోరాటాన్ని, ఎన్నో కరువు కాటకాలను చూశానని గ్రామస్తులకు తెలియజేసేవాడని గ్రామస్తులు తెలిపారు. అతని భార్య గత మూడు సంవత్సరాల క్రితం మృతి చెందింది. పోచయ్యకు ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు, మొత్తం మనుమలు, మనుమరాళ్లు, మునిమనుమలు కలిపి మొత్తం ఆయన కుటుంబం 45మంది ఉన్నారు. ఇప్పటికే ఒక కొడుకు, ఒక కూతురు మృతి చెందారు.

పోసానిపేట్‌లో అయ్యప్ప మహా పడిపూజ

రామారెడ్డి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, గ్రామ మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి స్వగృహంలో అయ్యప్ప పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, ఆటపాటలతో సందడి చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, వ్యాపారులు, వైద్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డిలో ఘనంగా బోనాలు

రామారెడ్డి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహిళలు బోనాలను ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ పాటలతో భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రజలు ఆకట్టుకునేలా కన్నుల పండుగ అలంకరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు, యువజన సంఘం నిధులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామికి జగిత్యాల న్యాయాధికారి పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రామారెడ్డి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రం - ఇసన్నపల్లి గ్రామాల మధ్య వెలిసిన కాలభైరవ స్వామి ఆలయంలో జగిత్యాల జిల్లా న్యాయాధికారి నీలిమా దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కాలభైరవ స్వామి ఆలయ గర్భగుడిలో వేదపండితులు శ్రీనివాస్‌శర్మ, మణి శర్మ మంత్రోచ్చారణలతో క్షీరాభిషేకం, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా న్యాయాధికారి నీలిమ ఆలయానికి చేరుకోగానే పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ గతంలో మొక్కిన మొక్కులు కోరికలు తీరాయని ఉద్దేశంతో ఆలయానికి చేరుకున్నారు. అనంతరం పురోహితులు ఆలయ విశ్వాసం గురించి, అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా న్యాయాధికారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావాలి



గ్రంథాలయచైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

భిక్కనూరు,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు ముందుకురావాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో పాల్వంచ మండలకాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు సమరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా గ్రంథాలయాల అభివృద్ధికి, ఆధునికరణకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

దోమకొండ,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి):దోమకొండ మాజీ సర్పంచ్ ఐరేని నర్సయ్య కూతురు శివాని హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు ఇలీయాస్, రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, గ్రంథాలయ శాఖ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో పాత రాజు, తీగల తిర్మల్‌గౌడ్, అనంత్‌రెడ్డి, శ్రీకాంత్, స్వామి, రమేష్, గోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్, ముత్తాగౌడ్, సిద్దారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - రోటి కపడా రోమాన్స్
దర్శన్ - విడుదల పార్ట్-2
ప్రియా 70 - పుష్ప-2
ప్రియా 35 - బచ్చలమల్లి

బాన్సువాడ

మహేశ్వరి - పుష్ప-2
వెంకటేశ్వర - ఫణి

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

